వై.యస్.ఆర్ .జిల్లా గెజిటు

Y.S.R District Gazette
(EXTRA – ORDINARY)
Published by Authority

Gazette No. 72 Kadapa Dt: 23.09.2021

**PROCEEDINGS OF THE SPECIAL COLLECTOR, GNSS., KADAPA**

**Ref.No.B/149/2021** - Notification by the Government **Dt:23.09.2021**

( సెక్షన్ 19 (1) ఎల్.ఎ. ఆర్ మరియు ఆర్ చట్టం 2013 మరియు రూలు 25(1) మేరకు)

ఇందువలన పై చట్టములోని సెక్షన్ 19 (1) ప్రకారము సంక్రమించిన అధికారాలను అనుసరించి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప వారు ఈ క్రింది షెడ్యూల్ లో నిర్దిష్టపరచిన భూములను కడప జిల్లా వేముల మండలము వేల్పుల గ్రామము నందు ప్రజా ప్రయోజనమునకై అనగా ఫ్రెజెర్ మెయిన్ ఆఫ్ మబ్బుచింతలపల్లి ట్యాంక్ మరియు కొట్టాలు ట్యాంక్ నిర్మాణము కొరకు సి.బి.ఆర్. కుడి కాలువ క్రింద 2.82 ఎకరములు ప్రజా ప్రయోజనమునకై పనులకు గాను సమకూర్చు నిమిత్తం భూసేకరణ అవసరమైయున్నదని ప్రకటించుచూ, ఇదే చట్టములోని విభాగము 15 మేరకు, ఆసక్తి గల వ్యక్తులను విచారించి ఎటువంటి అభ్యంతరములు లేవనియు మరియు రిక్వయరింగ్ బాడి, అనగా కార్యనిర్వాహక ఇంజనీర్, యన్.టి.ఆర్ టి.జి.పి. డివిజన్ నెం. 1, కడప వారు సదరు భూసేకరణకు కావలసిన నిధులు డిపాజిటు (ఆన్లైన్) చేసినందు వలన ఈ క్రింద కనపరచిన షెడ్యూల్ దాఖలా భూములకు డిక్లరేషన్ ఇవ్వడమైనది ౹ కేంద్ర చట్టం 30/2013.

## డిక్లరేషన్

2013వ సంవత్సరం చట్టము 30 లోని సెక్షన్ 19(1) (కేంద్ర చట్టము, 30/2013) క్రింద ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప వారు క్రింద షెడ్యూల్ లో చూపబడిన ఎకరముల 2.82 సెంట్లు విస్తీర్ణము గల భూమి ప్రజాప్రయోజనాలకు అనగా ఫ్రెజెర్ మెయిన్ ఆఫ్ మబ్బుచింతలపల్లి ట్యాంక్ మరియు కొట్టాలు ట్యాంక్ నిర్మాణము కొరకు సి.బి.ఆర్. కుడి కాలువ గాను సమకూర్చు నిమిత్తము అవసరమని ఇందుమూలముగా డిక్లరేషన్ ఇవ్వడమైనది.

# షెడ్యూలు

**గ్రామము : వేల్పుల** **మండలము::వేముల**

**ప్రజాప్రయోజన:** ప్రెజెర్ మెయిన్ ఆఫ్ మబ్బుచింతలపల్లి ట్యాంక్ మరియు కొట్టాలు ట్యాంక్

| క్రమ సంఖ్య | సర్వే నెంబరు | మొత్తం విస్తీర్ణము (ఎకరములలో) | అక్విజేషన్ క్రింద తీసుకొన్న విస్తీర్ణము (ఎకరములలో ) | ఆసక్తి గల వారి పేరు మరియు చిరునామా | హద్దులు | | | | చెట్లు, కట్టడాలు వగైరా వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | |
| 1 | 2 | 3 | 4 | 5 | 6a | 6b | 6c | 6d | 7 |
| 1 | 579/3B | 4.36 | 0.15 | లావనూరు చిన్న రామి రెడ్డి తండ్రి చిన్న స్వామి రెడ్డి | 578 | 583 | 579/3C | 579/3A | |
| 2 | 590/1 | 2.13 | 0.33 | జల్లా రామచంద్రా రెడ్డి తండ్రి చెన్నా రెడ్డి | 583 | 589 | 591 | 583 | |
| 3 | 589/2A | 1.13 | 0.09 | కుంచపు రమణమ్మ భర్త రమణయ్య | 589/2B | 589/1D | 589/3B | 589/1B | |
| 4 | 760/2C2 | 11.22 | 0.35 | ఆకుల జనార్ధన్ తండ్రి రాములు | 760/2C1 | 760/2C3 | 887 | 764 | |
| 5 | 764/1C2 | 7.26 | 0.36 | ఆకుల పుష్పావతి భర్త రాములు (0.10)<br>కటారు శివ ప్రసాద్ తండ్రి వెంకట స్వామి (0.13)<br>కటారు చంద్ర మోహన్ తండ్రి వెంకట స్వామి (0.13) | 764/1C1 | 764/1C3 | 764/2C2 | 766 | పైప్ లైన్ వేసినారు దుక్కి |
| 6 | 764/2C2 | 5.68 | 0.31 | దొండ్లపాడు సాలమ్మ భర్త రామసుబ్బయ్య | 764/2C1 | 764/2C3 | 760 | 764/1C2 | |
| 7 | 766/3B | 9.44 | 0.56 | శింఘంశెట్టి ఈశ్వరమ్మ భర్త శ్రీరాములు (0.29)<br>షేక్ జిలాని బాష తండ్రి అబ్దుల్ గఫూర్ (0.27) | 766/3A | 766/3C | 764 | 767 | |
| 8 | 768/2B | 3.22 | 0.29 | పాలెం వెంకటరమణ తండ్రి రాఘువులు | 768/2A | 768/2C | 767 | 773 | |
| 9 | 777/1A2 | 3.97 | 0.08 | షేక్ మహబూబ్ బాష తండ్రి ఖాసిం సాహెబ్ | 777/1A1 | 777/1B | 777/1B | 778 | |
| 10 | 777/1C2 | 8.23 | 0.30 | షేక్ మహబూబ్ బాష తండ్రి ఖాసిం సాహెబ్ (0.08)<br>షేక్ వల్లి తండ్రి చిన్న రాజా సాహెబ్ (0.07 ½ )<br>షేక్ బాష తండ్రి చిన్న రాజా సాహెబ్ (0.07 ½<br>షేక్ రఫి తండ్రి అబ్దుల్లా (0.07) | 777/1C1 | 777/1C3 | 773 | 777/1B | పైప్ లైన్ వేసినారు దుక్కి |
| | | మొత్తం : | **2.82** | | | | | | |

గమనిక: ఈ బహిరంగ ప్రకటన http://kadapa.nic.in అను వై.యస్.ఆర్. కడప జిల్లా అధికారి వెబ్ సైట్ లో చూచుకొనుట కొరకు ఉంచడమైనది.

భూసేకరణలో సముచిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస మరియు పునరాశయ హక్కు చట్టము 2013 లోని సెక్షన్ 16(1) ప్రకారము పునరావాసం, పునఃస్థాపన సర్వే మరియు ప్రభావిత కుటుంబాల గణన వేల్పుల గ్రామము నందు 24.02.2021న జరపబడినది. రైతుల స్థిరాస్తులు భూసేకరణలో లేవు ప్రభావానికి గురికాబడే (ప్రజలు కోల్పోయే) సౌకర్యాలు మౌలిక సదుపాయాలు ఏమియును లేవు. వేల్పుల గ్రామము భౌగోళిక ప్రాంతం నందు మొత్తం 3,943.94 ఎకరములు వ్యవసాయ భూమి కలదు దీని నుండి భూసేకరణ ఎకరముల **7.35** సెంట్లు [పట్టా భూములు ఎకరములు **2.82** సెంట్లు మరియు డి.కే.టి. భూములు ఎకరములు **4.53** సెంట్లు] వ్యవసాయ భూమి కలదు. భూసేకరణ క్రింద ప్రభుత్వము స్వాదీనం చేసుకొను సామజిక ఆస్తులు వనరులు ఏమియును లేవు. ఈ భూసేకరణ వలన నిర్వాసితులగు కుటుంబాలు ఏమియు లేవని ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్ & సంయుక్త కలెక్టర్, కడప వారికి సమర్పించగా వారు ఆమోదించడమైనది. కావున పునరావాసం మరియు పునరుపాది కల్పన ఆవశ్యకత లేదు. పిదప గ్రామములో పై చట్టంలోని సెక్షన్ 16(5) ప్రకారము ప్రజలు మరియు ఆసక్తి కలిగిన వ్యక్తుల నుండి అభ్యంతరాలు మరియు అభిప్రాయములు స్వీకరించుటకు వేల్పుల గ్రామ పంచాయతి ఆవరణం వద్ద తేది 21.05.2021న గ్రామ సభ నిర్వహించడమైనది. ఈ గ్రామ సభలో ముసాయిదా పధకమును ప్రచరించగా ప్రజలు మరియు ఆసక్తి కలిగిన వ్యక్తుల నుండి ఎటువంటి అభ్యంతరాలు తెలియచేయలేదు / రాలేదు . కావున సెక్షన్ 16(6) ప్రకారం తుది పునరావాస మరియు పునరుపాధి కల్పన శూన్య పధకము జిల్లా కలెక్టర్, కడప వారికి సమర్పించగా సెక్షన్ 17 (1) ప్రకారం జిల్లా కలెక్టర్ వారు ఆమోదించడమైనది.

సదరు భూములకు సంబంధించిన ప్లానును ప్రత్యేక కలెక్టరు (భూసేకరణ), గాలేరు నగరి సుజల స్రవంతి, కడప మరియు ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ), పి.బి.సి./యం.ఆర్.సి., కడప వారి కార్యాలయముల వద్ద ఉంచడమైనది, దానిని కార్యాలయ పనివేళలలో, పనిదినములలో తనిఖీ చేసుకోవచ్చును

సదరు పై తెలిపిన భూసేకరణకు సంబంధించిన భూముల యందు లభ్యమగు బొగ్గు గనులు, ఇనుప ఖనిజం, పలక లేక ఇతర ఖనిజములు ఏవేని సదరు భూమి యందు త్రవ్వకం జరుపు సమయములో బయల్పడిన పక్షములో సదరు భూమిని తీసుకొన్న ఉద్దేశ్యం నేరవేరుటకు ఉపయోగయుక్తమైనంత మేరకు మాత్రమే సదరు ఖనిజములను ఉపయోగించుకొనబడును.

**సం/- యం రామ్ మోహన్,**

**ప్రత్యేక కలెక్టరు** (భూ.సే.),

**జి.ఎన్.ఎస్.ఎస్., కడప.**